DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 29-03-2026

## గ్యాస్... పెట్రోల్ కొరత లేదు

- గృహ అవసరాల గ్యాస్ వ్యాపారాలకు వినియోగిస్తే కేసులు
- కలెక్టర్ రాహుల్ శర్మ

5





# భద్రగిరిపై వైభవంగా రామరాజ్యం..

శ్రీరామ పట్టాభిషేక వేడుకతో భద్రగిరి అయోధ్యపురిగా మారింది. గోదావరి నదీ తీరం సరయూ నదిని తలపించింది. త్రేతాయుగం మరోసారి భద్రాచలం నేలపై సాక్షాత్కరించింది. దక్షిణ అయోధ్యగా పేరుగాం చిన భద్రాచలంలో కొలువుదీరిన రామయ్య రాజాధిరాజుగా, సామ్రాట్గా సోమవారం భక్తులకు దర్శన మిచ్చాడు. పాంచరాత్ర ఆగమ శాస్త్రాలను అనుసరిస్తూ నిర్వహించిన పట్టాభిషేకం వేడుకకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీరాముడికి పట్టువస్త్రాలు సమర్పించారు.

- భద్రాచలం , మార్చి 28 డిడి 9 వార్త





### కనులపండువగా శ్రీరామ పట్టాభిషేకం

- అయోధ్యను తలపించిన మిథిలా స్టేడియం
- రాజదండం, రాజముద్రిక, రాజఖడ్గాలతో రామయ్యకు రాజలాంఛనాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల
- మిథిలా ప్రాంగణానికి తరలివచ్చిన భక్తజన సందోహం


2




## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ "మాయ"!!

- డ్యూటీకి డుమ్మా.. జీతానికి జై
- యూనిఫాంలో మద్యం కిక్కు
- బొర్రలు పెంచి.. భద్రతను గాలికొదిలేసి
- కాంట్రాక్టర్లపై బ్లాక్ మెయిలింగ్ పర్వం
- కంపెనీ పెనాల్టీలకు కాంట్రాక్టర్లు బలి
- ఫిట్ పరీక్షే పరిష్కారం అవనుందా

4





## అటవీ ఉత్పత్తులపై నిర్లక్ష్యం



- ఇప్పపూలు నేలపాలవుతున్నాయి
- సేకరణ లేక గిరిజనులకు నష్టం
- పశువుల మేతగా మారుతున్న అటవీ ఉత్పత్తులు
- ఉపాధి కోల్పోతున్న గిరిజన కుటుంబాలు
- జీసీసీ డిపోల నిర్లక్ష్యం
- అధికారుల ఉదాసీనతపై ఆగ్రహం
- తక్షణ సేకరణకు డిమాండ్
- అటవీ ఉత్పత్తులపై నిర్లక్ష్యం ఎందుకు?
- నేలపాలవుతున్న గిరిజనుల ఉపాధి

6



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
ఆదివారం
29-03-2026



శ్రీరామ పట్టాభిషేక వేడుకతో భద్రగిరి అయోధ్యపురిగా మారింది. గోదావరి నదీ తీరం సరయూ నదిని తలపించింది. త్రేతాయుగం మరోసారి భద్రాచలం నేలపై సాక్షాత్కరించింది. దక్షిణ అయోధ్యగా పేరుగాం చిన భద్రాచలంలో కొలువుదీరిన రామయ్య రాజాధిరాజుగా, సామ్రాట్గా సోమవారం భక్తులకు దర్శన మిచ్చాడు. పాంచరాత్ర ఆగమ శాస్త్రాలను అనుసరిస్తూ నిర్వహించిన పట్టాభిషేకం వేడుకకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీరాముడికి పట్టువస్త్రాలు సమర్పించారు.

- భద్రాచలం , మార్చి 28 డిడి 9 వార్త

# భద్రగిరిపై వైభవంగా రామరాజ్యం..




## కనులపండువగా శ్రీరామ పట్టాభిషేకం

- అయోధ్యను తలపించిన మిథిలా స్టేడియం
- రాజదండం, రాజముద్రిక, రాజఖడ్గాలతో రామయ్యకు రాజలాంఛనాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల
- మిథిలా ప్రాంగణానికి తరలివచ్చిన భక్తజన సందోహం



### ఆలయం నుంచి మిథిలా స్టేడియానికి

పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని సీతా సమేత శ్రీరాముడు లక్ష్మణుడితో కలిసి భక్తుల కోలాహలం నడుమ ప్రధాన ఆలయం నుంచి ప్రత్యేక పల్లకీలో ఉదయం 10. గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అర్చకులు మొదట విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం నిర్వహించారు. తర్వాత శ్రీరాముడికి పట్టాభిషేకం చేసేందుకు వీలుగా పండితులు రుత్విక్కులైన వశిష్ఠుడు, వామదేవుడు, జాబాలి, కశ్యపుడు, కాత్యాయనుడు. గౌతముడిని తమలో ఆవాహన చేసుకున్నారు.

### హనుమంతుని మెడలో ముత్యాల దండ

రామయ్య పట్టాభిషేకం అనంతరం రామయ్యకు ముత్యాల దండ ధరింపచేశారు. ఇది దండను సీతాదేవి మెడలోనూ ధరింపచేశారు. చివరకు అది దండను ఆంజనేయుడి మెడలో వేశారు.

దీంతో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం ముగియగా... పట్టాభిషేకం అనంతరం సీతాలక్ష్మణ సమేతుడైన రామయ్యకు తాతగుడి సెంటర్ వరకు రథోత్సవం నిర్వహించారు.



రథస్థం రాఘవం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే' అని బ్రహ్మ పురాణం చెబుతోందని, రథోత్సవంలో శ్రీ రాముడిని సేవించిన వారికి ముక్తి లభిస్తుందని అర్చకులు వివరించారు.

### సిరియ తిరువుడి పట్టాభిషేకం

వాల్మీకి రామయాణంలో పట్టాభిషేకానికి ముందు రోజు శ్రీరాముడు అయోధ్యను వదిలి వనవాసానికి వెళ్లారు. దీంతో ముందుగా శ్రీరాముడి పాదుకలకు పట్టాభిషేకం జరిగింది. ఆ తర్వాత రామయణ క్రమంలో సుగ్రీవుడికి, విభీషణుడికి పట్టాబిషేకాలు జరిగాయి. ఆ తర్వాతే శ్రీరామ పట్టాభిషేకం జరిగింది.

అయితే విష్ణువుకు అన్ని అవతారాల్లోనూ గరుత్మంతుడు సేవలు అందించగా రామావతారంలో మాత్రం హనుమంతుడు సేవ చేశాడు. దీంతో గరుత్మంతుడిని పెరియ తిరువుడిగా, హనుమంతుడిని సిరియ తిరువుడిగా కొలుస్తారు. శ్రీరాముడి పాదుకలతో మొదలైన పట్టాభిషేక మహోత్సవం సిరియ తిరువుడైన హనుమంతుడి పట్టాభిషేకంతో ముగిసింది.

### రాజ లాంఛనాలతో పట్టాభిషేకం

రామయ్య పట్టాభిషేకం రాజ లాంఛనాలతో వేదమంత్రోచ్ఛారణ లతో మొదలైంది. ముందుగా రాజదండాన్ని శ్రీరాముడి కుడిచేతిలో ఉంచారు. ఆ తర్వాత రాజముద్రిక తొడిగారు. రామదాసు చేయించిన పచ్చల పతకాన్ని శ్రీరాముడికి, చింతాకు పతకాన్ని సీతాదేవికి, రామమాడను లక్ష్మణుడికి అలంకించారు. శ్రీరాముడికి ఇరువైపులా దామరాలు ఉంది, ఆపై స్వర్ణచిత్రాన్ని స్థిరం చేశారు. చివరగా రాజఖడ్గాన్ని రామయ్య ఎడమ చేతిలో ధరింపజేశారు. స్వర్ణ చత్రం నీడలో రాజముద్రిక, రాజదండం, రాజఖడ్గం ధరించిన తర్వాత పట్టాభిషేకం కార్యక్రమాన్ని రుత్విక్కులు ప్రారంభించారు. మందపత్రయంలోని మూడు కలశాల్లోని సమస్త దేవతలు, సమస్త ఇలాలు, రామపరివారంతో కూడిన మంత్రిం చిన జలాన్ని శ్రీరాముడిపై ప్రోక్షణ చేస్తూ పట్టాభిషేకం కార్యక్రమాన్ని జరిపి చివరగా మంగళ హారతులు సమర్పించారు.

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్

శ్రీరామ పట్టాభిషేక మహోత్సవానికి ప్రభుత్వం తరపున గవర్నర్ పట్టువస్త్రాలు అందించడం అన వాయితీ. ఈ క్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరయ్యారు. ఉదయం హెలీకాప్టర్ ద్వారా సారపాకలోని ఐటీసీ ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా నేరుగా ప్రధాన ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పట్టాభిషేకం జరిగే మిదిలా స్టేడియం (అయోధ్యాపురి) కి చేరుకొని సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీదర్, భద్రాచలం ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్ , ఎస్పి ఎస్పీ రోహిత్ రాజు, ఆలయ ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మత్తులో తెలంగాణ యువత...

# పబ్‌లు, బెల్ట్ షాపుల ఆగడాలపై కట్టడి అవసరం

- వరంగల్ వేదికగా ప్రజాపక్ష స్వరం



**డీ డీ 9 వార్త, ములుగు :**
తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్మించాల్సిన యువత నేడు మద్యం మత్తులో మునిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా పెద్ద నగరాల్లో పెరుగుతున్న పబ్ సంస్కృతి, అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు యువతను వ్యసనాల బారిన పడేస్తున్నాయి. ఈ ప్రభావం క్రమంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపిస్తూ సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**నగరాల్లో నియంత్రణ లేకుండా పబ్‌లు**

హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో పబ్‌ల ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తూ రాత్రి వేళల్లో అధిక శబ్దంతో నిర్వహణ, మద్యం మత్తులో యువత చేసే అల్లర్లు స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అధికారులు ఉన్నా, ఈ అక్రమాలను అరికట్టడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల విస్తరణ**

పెద్ద నగరాల్లో మొదలైన ఈ సంస్కృతి ఇప్పుడు గ్రామాలకు కూడా చేరుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు యువతను మద్యం వైపు మళ్లిస్తున్నాయి. రాత్రింబవళ్లు మద్యం అందుబాటులో ఉండటం వల్ల యువత పనితీరు తగ్గిపోవడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు పడుతున్నాయి.

**సామాజిక ప్రభావం తీవ్రం**

ఈ పరిస్థితుల వల్ల యువత ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, కుటుంబ వ్యవస్థ దెబ్బతింటున్నాయి. మద్యం వ్యసనం పెరగడం వల్ల నేరాలు, రోడ్డు ప్రమాదాలు కూడా అధికమవుతున్నాయి.

**ప్రభుత్వంపై ప్రజల డిమాండ్**

పబ్‌లు, బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో కట్టడి చేసి, గ్రామీణ ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ, పోలీసులు సమన్వయంతో పనిచేసి అక్రమ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టాలని సూచిస్తున్నారు.

**హెచ్చరిక**

యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# జామా మసీదు కమిటి నూతన పాలకవర్గం ఎన్నిక...

- మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు...
- జామా మసీదు కమిటి నూతన అధ్యక్షులుగా అబ్దుల్ రబ్ బిన్ హైమద్
- శాలువాతో సత్కరించిన ములుగు జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ రవి యాదవ్



**డీ డీ 9 వార్త, ములుగు :**

తేది: 28.03.2026

శనివారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలో జామ మసీదు నూతన కమిటీని ఎంపిక చేయగా జామ మసీదు నూతన కమిటి అధ్యక్షులుగా అబ్దుల్ రబ్ బిన్ హైమద్ నియమించగా వారిని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జామ మసీదు కమిటి అధ్యక్షులు: అబ్దుల్ రబ్ బిన్ హైమద్ ఉపాధ్యక్షులు: అబ్దుల్ హాఫీజ్ బాబా

కార్యదర్శి: ఎండి. అఫ్రోజ్

ఉప కార్యదర్శి: ఎండి. షర్ఫుద్దీన్

కోశాధికారి: ఎండి. హాజీ పాషా

సభ్యులు: ఎండి. మన్సూర్ అలీ, ఎండి. నజీరుద్దీన్ బాబ్, ఎండి. అన్వర్ పాషా, ఎండి. ఖయ్యుమ్ నియమితులవ్వగా వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే జామా మసీదు కమిటి కోసం కృషి చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, కౌన్సిలర్ కుత్బుద్దీన్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎంపికైన జామ మసీదు కమిటి సభ్యులు అందరూ ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకిల్, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓంప్రకాష్, ములుగు మండలం మహిళా అధ్యక్షురాలు గుంటోజు పావని, జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మావరపు తిరుపతిరెడ్డి, లావుడియా రమేష్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి ఓడ రాజు, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి జయకర్, శంకరయ్య చారి, బొజ్జల కుమార్, సలీం, నిరంజన్ చారి, మాదారపు రాజు, ఓరుగంటి అనిల్, గుగ్గిల సృజన్, తణుకుల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలను కలవటానికి నిరాకరిస్తున్న చైర్మన్ బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పా గౌతమ్

**డిడి9వార్త / రామగుండం మార్చి 29:**
ఈరోజు స్థానిక జీడికే 2ఏ ఇంక్లైన్ లో కార్మికులను కలిసిన జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టి యూ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షోభంలో ఉందని దీని నుండి బయటపడడానికి సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు మరింత శాపంగా మారుతున్నాయని కార్మికులు అనేక సమస్యలతో తప్పనిసరి పరిస్థితులతో సర్వీస్ కొనసాగిస్తున్నారని అధికారులు అనేకచోట్ల నిరంకుశంగా వ్యవహస్తున్నారనీ, సింగరేణి కి కొత్తగా వచ్చిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ ను కలవడానికి నెలరోజుల నుండి ప్రయత్నిస్తున్న ఆయన అపాయింట్మెంట్ ఇవ్వటం లేదని మేము కార్మికుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ యాజమాన్యం సహకరించడం లేదు అని అన్నారు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో అడుగు పెట్టడానికి అనేక ఆంక్షలు విధిస్తున్నారు. కార్మిక సంఘ నాయకులు అధికారూ లను కలవడానికి లోనికి అనుమతించడం లేదు డైరెక్టర్ పా గౌతమ్ పోటు కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడడానికి కలవడానికి నిరాకరిస్తున్నాడు. కార్మికులందరూ కూడా ఇట్టి పరిస్థితుల్ని అర్థం చేసుకోవాలని. వీరి అహంభావాన్ని పోరాటాలతో బుద్ధి చెప్పాలని కోరారు. జి ఎల్ బి కే ఎస్,రాష్ట్ర నాయకులు. ఈ నరేష్ ఐ రాజయ్య, ఈ రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

- వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి
- ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు నునావత్ మహేష్ నాయక్

**డీ డీ 9 వార్త, ములుగు :**
ఎన్ఎస్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు, పత్తిపల్లి మాజీ ఎంపీటీసీ మహేష్ నాయక్ తెలిపారు. తన సోదరుడు నునావత్ సారయ్య స్మారకార్థం ఈనెల 28న మల్లంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకుని కంటి వైద్య శిబిరానికి హాజరుకావాలని మహేష్ నాయక్ కోరారు.



## కంచనపల్లిలో బొడ్రాయి ముగ్గు పోయు మహోత్సవం

**జనగామ,మార్చి 28(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో బొడ్రాయి ముగ్గు పోయు మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పూజారులు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించారు. యాగశాలలో కలశ స్థాపన, హారతులు, నైవేద్య సమర్పణ కార్యక్రమాలు చేపట్టారు.

మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొనగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

భక్తులు గ్రామాభివృద్ధి, శాంతి, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఇ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్రహం ఉపసర్పంచ్ మేకల జంపయ్య వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ గవ్వని నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## నేటి ఉద్యమ కారుల సమావేశాన్నీ జయప్రదం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు :**
తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో నేడు ఏర్పాటు చేయనున్న అత్యవసర సమావేశాన్ని జిల్లా లోని అన్ని మండలాలకు చెందిన ఉద్యమకారులు జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇప్పటి వరకు నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్రంలో , జిల్లాలో ఏర్పడ్డ కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశానికి అతిథులుగా రాష్ట్ర ,ఉమ్మడి జిల్లా నాయకులు హాజరు కానునారు. జిల్లా లోని జిల్లా కమిటీ బాధ్యులు, ముఖ్యనాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ కమిటీ అధ్యక్ష , కార్యదర్శులు సీనియర్ ఉద్యమ కారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.





# జనం మదిలో జంపన్న మానవత్వంలో పెద్దన్న

- పొలిటీషియన్ ప్రజలతోనే రిలేషన్ ఆపద అంటే అక్కడే ఉంటాడు
- ఆదుకోవడంలో ఆయన ఒక బ్రాండ్ అంబాసిడర్
- పేదల ఆరోగ్య ప్రదాత గా
- నిరుద్యోగ యువతకు దిక్సూచిగా
- విద్యార్థులకు క్రీడాకారులకు చేయూత
- యువతరానికి ఆయనో భరోసా
- ఉచిత జాబ్ మేళాలు_ వైద్య శిబిరాలు
- గిరిజన గ్రామాల్లో జంపన్న సేవా సవ్వడులు
- ప్రజాసేవే పరమావధిగా
- బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికి వారధిగా
- ద్విముఖ పాత్రల్లో భూక్య జంపన్న
- 
- వృద్ధుల కళ్ళల్లో వెలుగులు నింపుతున్న వైనం
- ప్రజలు అంటే అతడికి ప్రాణం
- ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న వైనం
- ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి
- బిఆర్ఎస్ సీనియర్లు జూనియర్లను కలుపుకొని పోతున్న జంపన్న
- నిత్యం ప్రజా సేవలో, ప్రజల మధ్య ఉంటున్న నాయకుడు
- 17,239 మందికి బిపి, షుగర్ టెస్టులు అవసరమైన వారికీ ఉచిత మందులు *ఇతర వైద్య పరీక్షలు
- 26 సార్లు ఉచిత కంటి వైద్య శిబిరాలు, నిర్వహించి 3284 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు
- గిరిజన గూడాల్లో దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ
- క్రీడాకారులకు, పేద విద్యార్థులకు ప్రోత్సాహం
- నిరుద్యోగులకు జాబ్ మేళ , ఉపాధి కల్పన
- పేదలకు పెద్దకొడకై ఆదుకుంటున్న భూక్య జంపన్నపై డీ డీ 9 వార్త లో ప్రత్యేక కథనం

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు మండలం, అన్నం పెల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య జంపన్న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలే ప్రాణంగా ముందుకు పోతున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను ఉన్నాను అంటూ ప్రజా సేవకై పరితపిస్తూ,ముందుకు సాగుతున్నారు. ఉన్నతమైన లక్ష్యం కోసం ,అభాగ్యులకు అండగా నిలుస్తూ , ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సేవా తత్పురుషుడుగా ఉంటున్న భూక్యజంపన్న మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఉచిత వైద్య శిబిరాలు ములుగు నియోజకవర్గంలో నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్నారని గుర్తించిన జంపన్న ఇప్పటి వరకు 26 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి దాదాపు 17,239 మందికి బీపీ, షుగరు, ఇతర టెస్టులు నిర్వహించి ,డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులను అందించారు. అలాగే ఇప్పటివరకు ములుగు నియోజకవర్గంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో 26 సార్లు ములుగు జిల్లా నియోజకవర్గం వ్యాప్తంగా కానయిగూడం, తాడ్వాయి, గోవిందరావు, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి, కొత్తగూడ మండలాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 3284 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించారు.

**ఆపన్న హస్తం అందించడంలో ఆయన రూటే సపరేటు**

వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే ఆదరించి ,ఆపన్న హస్తం అందించడంలో ఆయన ముందంజలో ఉన్నారు.

**నిరుద్యోగులకు బాసటగా.**

ములుగు నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా వ్యాప్తంగా, ఏటూరునాగారం ములుగు మండలాలలో 3 సార్ల మెగా జాబ్ మేళా నిర్వహించిన విద్యావంతుడు. యువతీ, యువకులకు బాసటగా నిలిచి తన వంతు సహకారం అందించిన గొప్ప వ్యక్తి భూక్య జంపన్న. నిరుద్యోగులకు మెగా జాబ్ మేళాలు ములుగు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బుకే జంపన్న వందలాది ప్రైవేట్ కంపెనీలను ములుగు నియోజకవర్గానికి తీసుకువచ్చి, మెగా జాబ్ మేళాను నిర్వహించారు. నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న యువతీ యువకులకు ఉపాధి కల్పించడంలో ఆయన సఫలీకృతం అయ్యాడు. ఉద్యోగం రాక ఇబ్బందులు పడుతున్న యువకులను చేరదీసి, పలు కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేల దారి చూపిన యువ నాయకుడు భూక్య జంపన్న. జంపన్న చూపిన దారిలో వందలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు వెళ్లి ఉద్యోగ అవకాశాలను పొందారు.

**క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం.**

చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరినీ ఆదరించి క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించడంలో చురుకైన పాత్ర పోషించాడు. క్రిడారంగలో ఎంపికైన పిల్లలకు తమవంతుగా ఆర్థిక సహాయం చేసి ప్రతిభ కనబరచేలా ప్రోత్సహించాడు. విద్యార్థుల ఉన్నతమైనా చదువుల కోసం ఎంతోమంది విద్యార్థులకు కాలేజీ ఫీజు, ఎగ్జామ్ ఫీజు కట్టి వారి చదువుకు ఆటంకం కలగకుండా అనేక సహాయసహకారాలు అందించి,అండగా నిలిచారు. క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి కోచింగ్ సెంటర్ లకు వెళ్లేందుకు సహాయ సహకారాలు అందించారు.

పలుసార్లు అన్నదాన కార్యక్రమం

అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే ఆలోచనతో 10సార్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గిరిజన గుడాలలో నిత్యవసర వస్తువుల పంపిణీ చేశారు.

దట్టమైన అడవిలో,గిరిజన గుడాలలో నివసిస్తున్న గుత్తికోయ గూడెంలోని పిల్లలకు బాసటగా నిలిచి, వారి ఉన్నత చదువుల కోసం అవసరమైన సామగ్రిని అందించి పెద్దన్నగా నిలిచారు. శీతాకాలం వచ్చిందంటే ఇబ్బందులు పడుతున్న గిరిజనుల కోసం దుప్పట్లు,నిత్యవసర సరుక...



## సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 140/ 2018 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**డిడి9వార్త / రామగుండం మార్చి 29:**

ఈరోజు స్థానిక ఆర్జీవన్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ 140/ 2018 నూతన క్యాలెండర్ ని అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరరావు మరియు జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆర్జీవన్ కన్వీనర్ ఆరెపల్లి హరీష్ మరియు లైసెన్ ఆఫీసర్ దుంత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగినది జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చూపిస్తాను అని అసోసియేషన్ సభ్యులకు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధికారులు ఎస్ ఓ టు జిఎం చంద్రశేఖర్, డీజీఎం పైడిశ్వర్,చిలుక శ్రీనివాస్, టు ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ మహంకాళి తిరుపతి , అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జనగామ జస్వంత్ , కోడి వికాస్,శ్రీకాంత్,లింగయ్య,శేఖర్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ "మాయ"!!

- డ్యూటీకి డుమ్మా.... జీతానికి జై
- యూనిఫాంలో మద్యం కిక్కు
- బొర్రలు పెంచి.. భద్రతను గాలికొదిలేసి
- కాంట్రాక్టర్లపై బ్లాక్ మెయిలింగ్ పర్వం
- కంపెనీ పెనాల్టీలకు కాంట్రాక్టర్లు బలి
- ఫిట్ పరీక్షే పరిష్కారం అవనుందా




**పెద్దపెల్లి బ్యూరో, మార్చి 28 (డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం, సిబ్బందిలో బాధ్యతారాహిత్యం. "డ్యూటీ వద్దు.. జీతం ముద్దు" అనే ధోరణి పెరగడం వల్ల రక్షణ వ్యవస్థ నిర్వీర్యమవుతోంది. ముఖ్యంగా బొగ్గు గనులు, యంత్ర పరికరాల రక్షణ చూడాల్సిన సిబ్బంది, తమ శారీరక ఫిట్‌నెస్‌ను పూర్తిగా విస్మరించడం వల్ల దొంగతనాలు, అక్రమ రవాణాను అరికట్టడంలో విఫలమవుతున్నారు. భారీ పొట్టలతో (బొర్రలతో) కనీసం నడవలేని స్థితిలో ఉన్న వారు, చురుగ్గా కదలాల్సిన సెక్యూరిటీ విధులకు ఏ రకంగా న్యాయం చేస్తారనేది పెద్ద ప్రశ్న. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, విధుల్లో ఉండి మద్యం సేవించడం. ఇది కేవలం క్రమశిక్షణారాహిత్యం మాత్రమే కాదు, సంస్థ భద్రతకు ముప్పు కలిగించే చర్య. ఇలాంటి సిబ్బంది వల్ల యాజమాన్యం కాంట్రాక్ట్ సంస్థలపై భారీగా పెనాల్టీలు విధిస్తోంది. దీనివల్ల నిజాయితీగా పనిచేయాలనుకునే కాంట్రాక్టర్లు ఆర్థికంగా నష్టపోతున్నారు. పైగా, తప్పును సరిదిద్దాలని చూస్తే యూనియన్ల అండతోనో లేదా వ్యక్తిగత బెదిరింపులతోనో కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేయడం ఒక మాఫియా సంస్కృతిని తలపిస్తోంది.

ఈ నేపథ్యంలో, సింగరేణి యాజమాన్యం ప్రవేశపెడుతున్న "నూతన ఫిట్ పరీక్షలు" అత్యంత కీలకం కానున్నాయి. ఇది కేవలం పరీక్ష మాత్రమే కాదు, వ్యవస్థను ప్రక్షాళన చేసే ఒక ఆయుధం. పని చేయని, మద్యం అలవాటు ఉన్న, అన్‌ఫిట్‌గా ఉన్న వారిని ఈ పరీక్షల ద్వారా ఏరివేసే అవకాశం ఉంటుంది. ఇది కాంట్రాక్టర్లకు ఒక రకంగా వరమే, ఎందుకంటే వారు సమర్థవంతమైన సిబ్బందితో పని చేయించుకునే అవకాశం కలుగుతుంది. సింగరేణి ఆస్తుల రక్షణ కోసం అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్

- కలెక్టర్ సమక్షంలో రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చ_ సానుకూల స్పందన*
- రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి –
- ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ విజ్ఞప్తి



**డీ డీ 9 వార్త, ములుగు టౌన్ :**

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి చేతుల మీదుగా తెలుగు పరాభవ నామ సంవత్సర నూతన డైరీ ఆవిష్కరణ జరిగింది.*

ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం అనంతరం బాదం ప్రవీణ్ కలెక్టర్‌ను కలిసి రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా మిల్లింగ్, ధాన్యం కొనుగోలు, చెల్లింపుల ఆలస్యం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాలపై స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

- పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో SPF అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు.



**మణుగూరు.మార్చి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిటిపిఎస్) స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్ పి ఎఫ్) యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నాడు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న పేరంటాల చెరువు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ పి ఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు ఈ సందర్భంగా మొక్కలు నాటారు. తన సిబ్బందితో కలిసి చెరువు పరిసరాల్లోని చెత్తను శుభ్రం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ రహిత మణుగూరు మన లక్ష్యమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతిఒక్కరూ బాధ్యతతో తమ ప్రాంత పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రమేష్ మరియు ఎస్ పి ఎఫ్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలి

- పోలీసుల దాడులు అంగీకారయోగ్యం కాదు"
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు
- భూక్య జంపన్న

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఆశా వర్కర్లపై జరిగిన పోలీసుల తోపులాట ఘటనపై బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో స్పష్టంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ.18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లపై పోలీసులు ఓవరాక్షన్ చేసి, అరెస్టుల పేరుతో మహిళలపై దాడి చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు ఆశా వర్కర్లు గాయపడటం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని జంపన్న స్పష్టం చేశారు. లేదంటే




ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.

# సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం జల దినోత్సవం వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు :**



ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ సీడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో, జిల్లా భూగర్భ జల శాఖ ములుగు సహకారంతో "నీరు మరియు లింగ సమానత్వం" థీమ్‌తో 36వ ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు స్నేహ రైతు ఉత్పత్తి దారుల సంఘ కార్యాలయం లో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రౌండ్ వాటర్ శాఖ అధికారిని దీపరెడ్డి మాట్లాడుతూ విఘవిషరిస్తున్నా పట్టనికరణ , ఎక్కువ నీటీ అవసరాలు ఉండటం వర్షపు నీరు భూగర్భ జలాలు మార్చకపోవడం అధికముగా నీటి వినియోగం వల్ల నీటి కొరత సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి తగినంత నీరు అందించాలంటే ప్రతి రైతు సూక్ష్మ బిందు సేద్యం ద్వారా వ్యవసాయ సాగు చేసేలా చుకుంటే నీటి సంరక్షణను అమలు చేయడం జరుగుతుందని ఉద్యాయనా శాఖ అధికారి తెలిపారు. వర్షపు నీటి ప్రతి బిందువును నిల్వచేసి భూగర్భ జలాలుగా మారుస్తే భావితరాలకు నీటి కొరత లేకుండా చేయవచ్చని అభిప్రాయపడ్డారు. పౌరులందరూ తమ బాధ్యతను గుర్తించి, తమ నివాస ప్రాంతాల్లో నీటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ కొరకు రైతులు ఎలా సంరక్షణ చర్యలు చేపట్టాలి నీటిని చేసె పద్ధతులు మరియు వాటి ఫలితాలను రైతులకు మహిళలకు వివరించారు. భవిష్యత్తులో నీటి సంరక్షణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉందని గ్రామ సర్పంచ్ దొంతి స్వరూపరెడ్డి తెలిపారు. జియాలజీ అధికారులు రైతులను ఉద్దేశించి నీ చెక్‌డ్యామ్‌లు, రీచార్జ్ కుళాయిలు, వర్షపు నీటి నిల్వ చర్యలు విజయవంతమైన ఫలితాలను ఇస్తున్నాయని జిఓలాజి అధికారులు వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి ద్వారా రైతులకు సాగునీటి లభ్యత పెరిగి ఆదాయం కూడా మెరుగుపడుతోందని స్నేహ రైతు ఉత్పత్తి దారుల సంఘం సి ఈ. ఓ చాందు పాషా తెలిపారు. విద్యార్థులు, యువత నీటి సంరక్షణలో ముందుండాలని, ప్రతి ఇంటిలో నీటి వినియోగంపై బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. చివరగా నీటి పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్ పాల్గొన్నారు.



# అమరావతిలో అభినందన సభ

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలోని "అమరావతి విద్యాలయం"లో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభ జరిగింది

ఈ సభకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లు హాజరైనారు. పూర్వపు వరంగల్ జిల్లాలో అనేక గురుకుల సీట్లు సాధించిన ఘనత "అమరావతి"సొంతం.అలాగే ఈ సంవత్సరం 100% గురుకుల సీట్లను సాధించింది. గతంలో మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిర పడ్డారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి బొమ్మకంటి వంశావతిరమేష్ గారు మాట్లాడుతూ నేను మీ విద్యార్థినే అని తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి మన ఊరికి, జిల్లాకి పేరు తీసుక రావాలన్నారు.ఉపసర్పంచ్ కొండ తిరుపతి గారు మాట్లాడుతూ లక్ష్మీదేవిపేట మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల పిల్లలకు అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తూ, సేవ దృక్పథంతో పనిచేస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ అభినందన సభకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల మా పిల్లలకు మంచి విద్యనందిస్తున్నది, అంతేకాకుండా మా పిల్లలకు గురుకుల సీట్లు కూడా వస్తున్నాయి. ఒక రకంగా "అమరావతి విద్యాలయం" మాకు ఒక వరంగా మారిందని తెలియచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య, డైరెక్టర్స్: మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయులు కిరణ్, నవ్య, మౌనిక, సోని, ఇందుశ్రీ, అనూష తదితరులు పాల్గొన్నారు

# మహిళా సేవకు గుర్తింపు...

**గోవిందరావుపేట, మార్చి 28:( డి డి 9 వార్త)**

మండలం లోని పసర గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు రెడ్డి సంధ్యారెడ్డి రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. “శివంగి ఆత్మీయ పురస్కారం-2026”ను అందుకుని ,ఆమె సేవలకు గౌరవం దక్కింది. ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు, మహిళా అభ్యున్నతికి చేసిన కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పీపుల్ మీడియా పాయింట్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను శివంగి ఆత్మీయ పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పసర గ్రామానికి చెందిన రెడ్డి సంధ్యారెడ్డి ఈ పురస్కారానికి ఎంపిక కావడం స్థానికంగా ఆనందం కలిగించింది. రెడ్డి సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీగా, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా ఆమె బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆమె సమాజ సేవలను గుర్తిస్తూ ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో శివంగి ఆత్మీయ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రజలు, నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో మహిళా శక్తిగా నిలిచిన, రెడ్డి సంధ్యారెడ్డి తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన ఉద్యమం



లో మహిళల పాత్ర విశేషమైంది. ఆ ఉద్యమంలో మహిళా విభాగంలో కీలక పాత్ర పోషించిన నాయకుల్లో రెడ్డి సంధ్యారెడ్డి ఒకరు. ఉద్యమకారుల రాష్ట్ర మహిళ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, మహిళలను సమీకరించడం, ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనించడం వంటి అంశాల్లో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారు. తెలంగాణ సాధన లక్ష్యంగా నిర్వహించిన ర్యాలీలు, దీక్షలు, నిరసన కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంలో ఆమె కృషి విశేషమైంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో ఆమె చూపిన నాయకత్వం ప్రశంసనీయం. ఉద్యమ సమయంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, మహిళా శక్తిని సమీకరించిన ఆమె పాత్రను సహచర ఉద్యమకారులు స్మరించుకుంటున్నారు. తెలంగాణ సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఏటూరునాగారంఅభివృద్ధిపై,,,,, ప్రతేక దృష్టి!!





- వేసవిలో దాహం తీర్చెందుకు తాగునీటి పనులు,,,
- చేతిపంపులు ఏర్పాటు వాటర్ కుండీలు,,,
- రోడ్లనిర్మాణంతో రవాణాతో మేరుగుపడె,,,
- ప్రజలకష్టాల్లో సర్పంచుశ్రీలత -లక్ష్మణ్ బాబు ఆహర్నిశలు,,
- ప్రజలు నాయకులు, ,కకర్యకర్త ల సాయంతో పనులు,,,,
- ప్రత్యేకప్రణాళికతో అభివృద్ధి పనులు,,

ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 28

ప్రజలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు అభివృద్ధికి

దోహదపడెపనులను చేపిస్తున్నారు ఏటూరునాగారంలో

ప్రతీవార్డులో పర్యటించి సమస్యలను స్వయంగక పరశీలిస్తున్నారు సర్పంచు కాకురమా్రిశ్రీలత లక్ష్మణ్ బాబు నాయకులు, కార్యకర్తలతో కలసిపనులు చేపిస్తున్నారు కొత్తగ ఏర్పాటయిన గ్రామపంచాయితీ పాలనరూపురేఖలు మారుతున్నారు ఎన్నికలముందుచేప్పిన పనులుచేసెందుకు అడుగులు పడుతున్నాయి హర్పంచు చేపిస్తున్నపనులతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు కాకులమా్రి కుటుంబం అంటె ఈవిధంగకనె అభివృద్ధికి దోహదపడుతుంది అనిప్రజలు అంటున్నారు ఎందుకంటె గడచినకొంతకాలం కిందట కాకులమారి చక్రధర్ రావు హర్పంచుగా పనులుచేయించి

ప్రజలుమన్ననలు పొందారు, అదేవిధంగా సి బి ఐ డైరెక్టర్ గా విజయరామారావు పనిచేసి రాష్టంలో కాకుండా దేశవ్యాప్తంగా ఏమిటొ చూపించారు, 1974 నుంచి 2982 దాక కాకులమా్రి తాతపాలన సాగింది ఆతర్వాత స,దరుడు చక్రాదర్ రావు ఇంతకంటెముందు వీళ్లతండ్రిహర్పంచుగా చేసినట్లు గ్రామస్తులు తెలిపారు,

**రోడ్ల నిర్మాణంతో రవాణా మెరుగు,,,!!**

గ్రామంలో రోడ్లను వేయించడంతొ రవాణా మెరు గుపడింది,,గ్రామంలోని వార్డుల్లో గల్లీరోడ్లువేయిం చారు కూలీలు,, విద్యార్థులు వాహనాలు వెల్లెందుకు దోహదపడుతున్నాయి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండాపోయింది ,ఎన్నిసార్లు ఉన్నాయె, సైడుకాలువలు ప్రదానరోడ్డు, రామాలయవీది ఎస్సీకాలనీ,, మానసపల్లి, సినిమాహలు రోడ్డు, ఒకపాతబస్టాండు రోడ్డునిర్మించడం మిగిలి ఉంది

***తాగునీటిపనులు,,,,!!**

ప్రస్తుతం వేసవిలొ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా పనులుచేపించుతున్నారు వార్డులవారిగా ఎక్కడతాగునీరు కొరతగా ఉంటె అక్కడచేతిపంపు వేయించడం చేయిస్తున్నారు నీటికులాయిలను కూడా ఏర్పాటుచేయించెను నల్లాలు ఎక్కడలేవొపరశీలించి అక్కడికి వెల్లిపనులు చేయించి ప్రజలను కలుసుకుంటున్నారు ఈవిధంగా ప్రజాసమస్యలను తీర్చడంలొ సర్పంచు కాకులమారిశ్రీలత లక్ష్మణ్ బాబులు ప్రజలమన్ననలు పొందుతున్నారు,






## వడగండ్ల వాన నష్టాలకు పరిహారం వెంటనే ఇవ్వాలి

- ఏప్రిల్ 2న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి: తుమ్మల వెంకట్ రెడ్డి

గోవిందరావుపేట, మార్చి 28( డి డి 9 వార్త)

మండలంలో శనివారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, 2025 ఏప్రిల్ 7న కురిసిన వడగండ్ల వానతో మండలంలో వేలాది ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఇంతకు ముందు కురిసిన వడగండ్ల వానలతో కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వందలాది ఎకరాలు నష్టపోయాయని, జిల్లావ్యాప్తంగా ఏప్రిల్ -మే నెలల్లో పంట నష్టం 50 నుంచి 80 శాతం వరకు నమోదైందన్నారు. రైతు సంఘం ఆందోళనల ఫలితంగా అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేసినా, ఇప్పటివరకు రైతులకు పరిహారం అందలేదని విమర్శించారు. ప్రభుత్వం ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించి, ములుగు జిల్లాకు రూ.5.72 కోట్లు విడుదల చేసినట్లు తెలిపినా, ఏడాది గడిచినా రైతుల ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు పెట్టి పంటలు సాగు చేసి నష్టపోయినా, ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టిస్తూ రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదని పేర్కొంటూ, విడుదల చేసిన రూ.5.72 కోట్ల పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 2న గోవిందరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాలో రైతులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కాపకోటేశ్వరరావు, ఖ్యాతం సూర్యనారాయణ, నిమ్మల, బిక్షం, గుండు లెనిన్, పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులపై నిర్లక్ష్యం

- ఇప్పపూలు నేలపాలవుతున్నాయి
- సేకరణ లేక గిరిజనులకు నష్టం
- పశువుల మేతగా మారుతున్న అటవీ ఉత్పత్తులు
- ఉపాధి కోల్పోతున్న గిరిజన కుటుంబాలు
- జీసీసీ డిపోల నిర్లక్ష్యం
- అధికారుల ఉదాసీనతపై ఆగ్రహం
- తక్షణ సేకరణకు డిమాండ్
- అటవీ ఉత్పత్తులపై నిర్లక్ష్యం ఎందుకు?
- నేలపాలవుతున్న గిరిజనుల ఉపాధి

ఏటూరునాగారం (క్రైమ్), మార్చి 28 (డీడీ9 వార్త):

అటవీ ప్రాంతాల్లో గిరిజనుల జీవనాధారంగా నిలిచే అటవీ ఉత్పత్తుల సేకరణలో తీవ్ర నిర్లక్ష్యం బయటపడుతోంది. ప్రస్తుత వేసవి సీజన్‌లో ఇప్పపూలు, తైసుబంక, చిల్లగింజలు విస్తారంగా లభిస్తున్నప్పటికీ, సరైన సేకరణ వ్యవస్థ లేకపోవడంతో ఇవి నేలపాలవుతున్నాయి.

ప్రతిరోజూ తెల్లవారుజామున చెట్ల నుంచి కిందపడే ఇప్పపూలను గిరిజనులు సాధారణంగా సేకరించి జీవనం సాగిస్తారు. ఒక్కో కుటుంబం రోజుకు 5 నుంచి 20 కిలోల వరకు ఇప్పపూలను సేకరించగలుగుతారు. అయితే ప్రస్తుతం సేకరణ జరగకపోవడంతో పూలు చెట్ల కిందనే పడి పాడవుతున్నాయి. మేత కోసం అడవికి వెళ్లే పశువులు వాటిని తినడం వల్ల మరింత నష్టం జరుగుతోంది.

**ఉపాధి కోల్పోతున్న గిరిజన కుటుంబాలు**

అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారా వచ్చే ఆదాయం గిరిజన కుటుంబాలకు ప్రధాన ఆదారంగా ఉంటుంది. ఈ ఆదాయంతో వారు నిత్యావసర సరుకులను కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం సేకరణ వ్యవస్థ నిలిచిపోవడంతో ఎన్నో కుటుంబాలు ఉపాధిని కోల్పోతున్నాయి.


**జీసీసీ డిపోల నిర్లక్ష్యం**

ప్రతి గ్రామంలో ఉండే జీసీసీ (GCC) డిపోల ద్వారా అటవీ ఉత్పత్తులను సేకరించాల్సి ఉంది. గతంలో సేల్స్‌మెన్లు గ్రామాల నుంచి ఉత్పత్తులను సేకరించి నర్సంపేట, ఏటూరునాగారం సబ్‌డివిజన్ల గోదాంలకు తరలించేవారు. అక్కడి నుంచి విశాఖపట్నం హెడ్ ఆఫీసుకు పంపించి గిరిజనులకు న్యాయమైన ధర చెల్లించేవారు.

ప్రస్తుతం తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం, గోవిందరావుపేట, పస్రా, వెంకటాపురం, గణపురం, మహదేవన్‌పురం, మహాముత్తారం మండలాల్లో ఉన్న డిపోల ద్వారా సేకరణ జరగకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది.

**తక్షణ చర్యలు అవసరం**

అటవీ ఉత్పత్తుల సేకరణను వెంటనే ప్రారంభించి గిరిజనులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. లేకపోతే సహజంగా లభించే ఈ సంపద వృథా అవడంతో పాటు గిరిజనుల జీవనోపాధి మరింత కష్టాల్లో పడే ప్రమాదం ఉంది.





# ఈవ్ టీజింగ్ పై ప్రత్యేక నిఘా

**భూపాలపల్లి మార్చి 28( డిడి 9వార్త )**

పదవ తరగతి పరీక్షా కేంద్రం వద్ద ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘాఏర్పాటు చేశారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పదవ తరగతి పరీక్షల సందర్భంగా, పరీక్షా కేంద్రం వద్ద బాలికలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈవ్ టీజింగ్‌ను పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశంతో టేకుమట్ల ఎస్సై అమూల్య సాధారణ మహిళ వేషధారణలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులతో కలిసి ఉండి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో అల్లరి చేసే యువకులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, బాలికలు నిర్భయంగా పరీక్షలు రాసేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థినుల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత అని, పరీక్షా కేంద్రాల వద్ద ఈవ్ టీజింగ్, వేధింపులు, అనుచిత ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలు ధైర్యంగా చదువుపై దృష్టి పెట్టి పరీక్షలు రాయాలని సూచించారు.





# జనగామలో TBNRKS మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ:మార్చి 28(డిడి 9 వార్త) బ్యూరో**

(TBNRKS) భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 7న జరగనున్న మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్యపేట రోడ్డులోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని, కార్మికులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**మహాదేవపూర్ మార్చి 28 ( డిడి 9 వార్త )**



భారత రాష్ట్ర సమితి మహాదేవపూర్ గ్రామశాఖ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేస్తూన్న దానిని ప్రజల్లో తీసుకెళ్లాలని కార్యకర్తలు, నాయకులు పార్టీని బలోపేతం చేస్తూ పుట్ట మదన్న గెలుపే లక్ష్యంగా పనిచేసే దిశలో వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు .

ఈ లాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం వలన కార్యకర్తలలో మనో ధైర్యం కల్పించినట్టు ఉంటుంది అని పలువురు కార్యకర్తలు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గం మహిళా విభాగం ఇంచార్జి కేదారి గీత, నాయకులు శంషీర్ బేగ్, అలీమ్, దేవేందర్, వెంకట స్వామి, సల్మాన్, అరుణ, ప్రకాష్, శంకర్, కుమార్,, రాకేష్, స్వామి, సుధాకర్, రవి సిరంగి, అక్రమ్, సమ్మయ్య, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఎన్‌టీపీసీ సిఎస్ఆర్ నిధులతో మహిళల కోసం విశ్రాంతి గదుల నిర్మాణానికి భూమి పూజ

- **ఆరు పోలీస్ స్టేషన్లలో 75 లక్షలతో నిర్మాణం**
- **మహిళా సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు లక్ష్యం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 28 (డిడి9 వార్త):**

ఎన్‌టీపీసీ రామగుండం సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం భాగంగా గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళల కోసం విశ్రాంతి గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా గోదావరిఖని పరిధిలోని మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో మహిళల కోసం విశ్రాంతి గదులను నిర్మించేందుకు ఎన్‌టీపీసీ రామగుండం సంస్థ 75 లక్షల వ్యయంతో ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళా పోలీస్ సిబ్బందికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, భద్రత మరియు గౌరవ ప్రదమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఉంది.

ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ & టీ) చందన్ కుమార్ సమంత, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్ కుమార్ సికందర్, ఏసీపీలు, డీసీపీలు, ఎస్‌హెచ్ఓలు మరియు సిఎస్ఆర్ బృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధి పట్ల ఎన్‌టీపీసీ రామగుండం సంస్థ కట్టుబాటు, ముఖ్యంగా మహిళల కోసం సమగ్ర మరియు సహాయక వసతులు కల్పించడంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు అని అధికారులు తెలిపారు.








## యథేచ్ఛగా చెట్ల నరికివేతకు

# ఆర్ అండ్ బి అధికారులు సిద్ధం

- **పనిలో పనిగా రోడ్డుకు అడ్డంగా ఉన్నవి లేనివి అన్ని నరికేందుకు సిద్ధం**
- **ప్రైవేటు కలప వ్యాపారస్తులతో అధికారులు కుమ్మకు అంటూ స్థానికుల ఆగ్రహం**

**బోనకల్,మార్చి 28,(డీడీ9 వార్త):**

చెట్లు ఉంటే క్షేమం అని,చెట్లను పెంచాలని ప్రభుత్వాలు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామపంచాయతీ తోపాటు అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటుతుంటారు. కాలక్రమేనా ఆ మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా మారి వాహన దారులకు చల్లని నీడను అందజేస్తున్నాయి,అలాంటి వృక్షాలను తొలగించేందుకు ఆర్అండ్ బి అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో కలిసి రంగం సిద్ధం చేస్తున్నారు,వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రావినూతల నుంచి ప్రొద్దుటూరు వరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగిల్ లైన్ గా ఉన్న రోడ్డును భవిష్యత్తు తరాల అవసరాల కోసం డబుల్ లైన్ గా మార్చేందుకు నిధులు సమకూర్చారు,అంతేకాదు దానికి సంబంధించి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి ,ఇంతవరకు బాగానే ఉన్నా రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న క్రమంలో రోడ్డుకి ఇరువైపులా అక్కడక్కడ కొద్దిపాటి చెట్లు మాత్రమే అడ్డుగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్న ఆర్అండ్ బి అధికారులు ప్రైవేటు కలప కొనే వ్యక్తులతో కుమ్మక్కైపనిలో పనిగా అడ్డుగా ఉన్న చెట్లతో పాటు,అడ్డురాని వాటిని కూడా తొలగించేందుకు అధికారులు సీక్రెట్ గా ఎటువంటి ప్రకటనలు లేకుండా తతంగం నడుపుతున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు,వీరితోపాటు అటవి అధికారులు ఇప్పటివరకు పర్యవేక్షణ చేయకపోగ వేలంపాటలో సుమారు 300 చెట్లకు పర్మిషన్లు ఇచ్చినట్లు తెలుస్తుంది.

ఇదే విషయమై స్థానిక గ్రామస్తులను వివరణ కోరగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని అధికారులు అంచనా వేసిన అన్ని చెట్లు పోయే పరిస్థితి లేవని చెప్పారు,అటవీ,ఆర్అండ్ బి అధికారుల తీరుపై వారు పలు అనుమానాలు సైతం వ్యక్తం చేస్తున్నారు ,ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి స్థానిక చెట్లను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు., చెట్లను నరికేయడం విచారకరం:పర్యావరణ ప్రేమికులు రావినూతల నుంచి ప్రొద్దుటూరు వరకు గల ప్రధాన రోడ్డులో రోడ్డుకి ఇరువైపులా అడ్డుగా ఉన్నాయని చెట్లను నరికేయడం విచారకరం.పచ్చని చెట్లు నరికివేయడంతో రోడ్డంతా బోసిపోతుందని,అడ్డుగా ఉన్న వాటిని మాత్రమే తొలగించాలని లేని వాటి జోలికి పోవద్దన్నారు, ప్రభుత్వం పచ్చదనంకు అధిక ప్రాధాన్యతనిస్తుంటే మరోపక్క చెట్లను ఇష్టాను సారంగా తొలగించడంను చూస్తుంటే బాధ కలుగుతోందన్నారు...

# గ్యాస్... పెట్రోల్ కొరత లేదు

- -గృహ అవసరాల గ్యాస్ వ్యాపారాలకు వినియోగిస్తే కేసులు
  -కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి మార్చి 28 ( డిడి 9వార్త )**

జిల్లాలో గ్యాస్, పెట్రోల్,డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఎలాంటి కొరత లేదని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్పి సంకీర్త్ తో కలిసి జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ కొనసాగాలని ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం లక్షా 20 వేల మంది గ్యాస్ వినియోగిస్తున్నారని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులకు యధావిధిగా గ్యాస్ సరఫరా జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు. పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ అత్యవసర సేవలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో డిటీలు, ఎస్ ఐ.లు పర్యవేక్షణ చేస్తున్నారని, వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని ఆర్టిఓకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల బుకింగ్ సైకిల్ అమలులో ఉందని, బుకింగ్ క్రమం ప్రకారమే సిలిండర్ సరఫరా జరుగుతోందని తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయంలో ఓటిపి విధానం తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అమాంతం బుకింగ్‌లు పెరగడం వల్ల డిమాండ్ అధికమవుతోందని గుర్తించిన కమిటీ, ప్రజలు అవసరానికి మించి బుకింగ్ చేయకుండా, నిల్వలు చేయకుండా ఉండాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఎల్పీజీ వినియోగంపై వెల్ఫేర్ అధికారి, డీఈఓ పర్యవేక్షణ చేయాలని, వార్డెన్లు, హెడ్‌మాస్టర్లు సరైన వినియోగం చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్, అనధికార రీఫిల్లింగ్ సెంటర్లు, అక్రమ నిల్వలు, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్, పెట్రోల్, డిజిల్ నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, పోలీస్ శాఖతో కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, మళ్లింపు, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి మొత్తం 19 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హోటళ్లు, ధాబాలలో అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధితులపై నిత్యావసర వస్తువులు చట్టం 1955 సెక్షన్ 6A కింద కేసులు నమోదు చేశామన్నారు. కమిటీ కఠినంగా వ్యవహరించాలని నిరంతర తనిఖీలు, అప్రమత్తత ద్వారా అక్రమాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. అధికారులు పారదర్శక సరఫరా, సమర్థవంతమైన పర్యవేక్షణ, సమయానుకూల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్లు తో సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందొద్దని సూచించారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అసత్య ప్రచారాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి రద్దీ లేకుండా పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడోన్లు వద్ద పటిష్ట నిఘా.కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ డీఈఓ రాజేందర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖల అధికారులు, హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ అమర్త్యదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

- ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం చేయండి
- ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు
- కార్మికులకు నష్టదాయకమని ఆరోపణలు
- కలెక్టరేట్‌లు, పరిశ్రమల ముందు నిరసనలు



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 28 (డిడి9 వార్త):**

దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులకు నష్టదాయకంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ పిలుపునిచ్చారు.

బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పార్లమెంట్ లో ఆమోదించిన ఈ లేబర్ కోడ్లు పారిశ్రామికవేత్తలకు లాభదాయకంగా మారి, కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమంపై ప్రతికూల ప్రభావం చూపే ఈ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా "బ్లాక్ డే" నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ల ముందు, పరిశ్రమల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టి, బ్లాక్ బ్యాడ్జ్‌లు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు.




# నెల్లుట్ల చెరువు కాలుష్యంపై కమిషనర్‌కు వినతి

**జనగామ మార్చి 28(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ: నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మున్సిపల్ కమిషనర్ ని కలిసి చెరువు కాలుష్య సమస్యపై వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీ మురుగునీరు చెరువులోకి చేరడంతో గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు, రైతులు సాగు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

మురుగునీటిని మళ్లించడం లేదా శుద్ధీకరణ చర్యలు చేపట్టాలని కోరగా, సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

# మణుగూరు - ఏటూరునాగారం ప్రధాన రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్..

- రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్..
- మండుటెండలో నానా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగస్తులు,సాధారణ ప్రజలు..
- ప్రధాన సమస్యను పరిష్కరించేది ఎవరు అంటున్న ప్రజానీకం..




**మణుగూరు.మార్చి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో శనివారం మధ్యాహ్నం మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.మణుగూరు సి ఎస్ పి వద్దనుండి విజయనగరం వరకు బిటిపిఎస్ బొగ్గు లారీలు, మరియు ఇసుక లారీల రద్దీతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బొగ్గుగనుల ప్రాంత లారీలు మరియు ఇసుక లారీలు ఒకేసారి రాకపోకలు సాగించడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.కార్లు,ఆటోలు, ద్విచక్ర వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.మణుగూరు సి ఎస్ పి ప్రాంతంలో బొగ్గు లోడింగ్ కోసం వచ్చిన లారీలను, లోడింగ్ తీసుకుని వచ్చిన లారీలను కూడా వివిధ కారణాలతో ప్రధాన రహదారిపైనే నిలిపి ఉంచడం, మరియు లారీ మెకానిక్ షెడ్లు, టైర్ల షాపులు ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో సమస్య ఉన్న వాహనాలను రహదారి పక్కనే నిలిపి ఉంచడంతో అనేక మార్లు ట్రాఫిక్ జామ్ లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయిన సందర్భాలున్నాయి. పీక్ సమయాల్లో ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ నియంత్రణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లారీల పార్కింగ్, మరియు సమయ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రధానంగా ఇసుక లారీలు మరియు బిటిపిఎస్ కు వెళ్ళే బొగ్గు లారీల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మార్చి 29న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం

- టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ



**బోనకల్,మార్చి 28,(డీడీ9 వార్త):**

నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు.

ఈనెల 29న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో సాయంత్రం 5 గంటలకు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేస్తారన్నారు,మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలు,నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనాలనీ ఆహ్వానించారు.

# ఉచిత కంటి పరీక్షల శిబిరం – పసరలో 30న నిర్వహణ

**గోవిందరావుపేట, మార్చి 28 (డిడి 9 వార్త)**

మండలంలోని పసర గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం ఈ నెల 30వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె. తాజుద్దీన్ తెలిపారు. సామ శ్రీకాంత్ రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో నైపుణ్యం గల స్పెషలిస్ట్ నేత్ర వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు మరియు కళ్లద్దాలు అందజేయనున్నట్లు చెప్పారు. శనివారం ఐ క్యాంపు ఏర్పాట్లను ఎస్ఐ తాజుద్దీన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా డ్రైవర్లు మరియు ఎక్కువసేపు సెల్‌ఫోన్ ఉపయోగించడం వల్ల కంటి చూపు తగ్గిన వారికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎస్పీ



కిషోర్, సీఐ దయాకర్ ఆదేశాల మేరకు, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి చూపును మెరుగుపరుచుకోవాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ శిబిర సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా చేసి, అర్హులైన వారందరూ తప్పకుండా పాల్గొనాలని సూచించారు.

# కాటాపురం అభివృద్ధిపై,,, ప్రత్యేక దృష్టి,,,!!

- ప్రజలదాహం తీర్చేందుకు ప పైపు లైనుల మరమ్మత్తులు,,
- ముమ్మరంగా పారిశుధ్య పనులు,,,
- ప్రగతిపథంలోకి ప్రజాసమస్య లు
- అందరిసాకారంతో గ్రామాభి వృద్ధికి దోహదం,,,





**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి 28**

ప్రజాసమస్యలను అందరిసాకారంతొ చేపడుతున్నారు కొత్తగా ఎన్నికైన సర్పంచులు సమస్యలపై దృస్టిపెట్టారు మండలంలోని కాటాపురంలొ ప్రజాసమస్యలపై దృష్టిపెట్టారు సర్పంచు దిడ్డిమొహన్ రావు ,,ఉప సర్పంచు పాలకుర్తిబాబు ప్రజల ఆరోగ్యం పారిశుద్యం తాగునీరు సరఫరాపై దృష్టిపెడుతు పనులుచేపిస్తున్నారు గ్రామంలొ ఎక్కడసమస్య ఏర్పడినా పరిస్కరిస్తు అభివృద్ధికి పాటుపడుతున్నారు, హైస్కూల్ ను సందర్సించడం క్రీడలు పెంపొందుటకు దోహదపడె సూచనలు సలహాలు ఇవ్వడం విద్యాభివృద్ధికి తొడ్పడటం జరుగుతుంది విద్యతొపాటు క్రీడలొరాణిస్తున్నారు, గ్రామాభివృద్ధి ప్రగతిపథంలొ నడిసెందుకు బాటలువేస్తున్నారు తాగునీటిని సరఫరాచేసె బోర్లను ఏర్పాటుచేశారు కాలినమొటర్లను తొలగించి కొత్తవాటిన అమర్చినారు తాగునీరు నిరంతరం నడుస్తుంది, గ్రామంలొని వార్డులవారిగా ఎక్కడసమస్య ఏర్పడినా అక్కడ గ్రామపంచాయితీ కారోబార్ ,,సిబ్బంది పనులు చేస్తున్నారు సర్పంచు దిడ్డిమొహన్ రావు,,ఉపసర్పంచు పాలకుర్తిబాబు సలహాలు,,సూచనలమేరకు గ్రామపంచాయితీ పనులుచేపిస్తున్నారు గ్రామాన్ని అభివృద్ధిపథంలొ తీసుకవచ్చెందుకు సాహాయకచర్యలు చేపడుతున్నారు గ్రామంలొని వార్డులవారిగా ప్రజల ఆరోగ్యం పై దృష్టిపెట్టారు ప్రస్తుతవేసవిలొ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు వైద్యులు సిబ్బందిదృష్టికి తీసుకెల్లి హెల్తుక్యాంపులను చేపట్టెందుకు దోహదపడుతున్నారు,,




# రాజీమార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలి

- నైతిక విలువలు పాటించాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు

**భూపాలపల్లి మార్చి 28 ( డిడి 9వార్త )**

నైతిక విలువలు పాటించి రాజీ మార్గంలో సాగాలని వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోదర భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని, డబ్బుని, సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేయగా నాగులువందల ముప్పై నాలుగు పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి. రెండువేల నూట ముప్పై ప్రీ లిటిగేషన్ కేసులు కూడా పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి,న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డి.ఎస్.పి సూర్యనారాయణ , సీనియర్ న్యాయవాదులు వలబోజు శ్రీనివాస చారి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సీఐ లు నరేష్ కుమార్, పెద్దన కుమార్, ఎస్సై సుధాకర్, బెంచ్ మెంబర్లు మొహమ్మద్ లతీఫ్, కనపర్తి కవిత, ఎల్. విష్ణు, సయ్యద్ అబ్దుల్ కలాం, కె. చిరంజీవి, ఎస్.కె. మొయినుద్దీన్, ఇతర న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే నాయకత్వం లేక మండలంలో

# అభివృద్ధి పనుల నిర్లక్ష్యం..

- "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" గా మారిన గ్రామాల పరిస్థితి..
- పర్యవేక్షణ లేక నాసిరకం పనులు పెరుగుతున్నాయనే ఆరోపణలు..
- ప్రజా సమస్యలపై స్పందించే వేదిక లేక ఇబ్బందులు..
- బాధ్యతాయుత ప్రతిపక్షం అవసరమని ప్రజల డిమాండ్.

**మణుగూరు.మార్చి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రశ్నించే నాయకత్వం లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ పనులు ప్రారంభించినా అవి పూర్తికాకుండా మధ్యలోనే నిలిచిపోతున్నాయనికొన్ని పనులు నాసిరకంగా ఉంటున్నాయని ప్రజలు పలుమార్లు మందలించినా పట్టించుకున్న దాఖలాలు లేవని“ఎక్కడ వేసిన గొంగడి అక్కడే” అన్నట్టుగా పరిస్థితి మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన సమాధానాలు లేకపోవడం నాయకత్వ లోపాన్ని స్పష్టంగా చూపిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. మండలంలో సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, టిడిపి, బీజేపీ వంటి ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ, ప్రతిపక్షం ఉందా లేదా అన్న సందేహాలు ప్రజల్లో బహిరంగంగానే వ్యక్తమవుతున్నాయిఅధికార పక్షం చేపడుతున్న పనులపై గట్టి పర్యవేక్షణ లేకపోవడంతో అనేక లోపాలు వెలుగుచూస్తున్నాయని వారు అంటున్నారు. ప్రతిపక్షం బలంగా లేకపోవడం వల్ల అభివృద్ధి పనుల్లో నాణ్యత తగ్గిపోతుందని, కొంతమంది కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామస్థాయి కార్యకర్తలు కూడా నిరుత్సాహానికి గురవుతున్నారని సమాచారం. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లే వేదిక లేకపోవడంతో వారు దీనస్థితిలో ఉన్నారని, తమ సమస్యలను వినిపించుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. ప్రతిపక్షం బలంగా ఉంటేనే అధికార యంత్రాంగంపై నియంత్రణ ఉండి, పనులు పారదర్శకంగా జరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరం అత్యవసరంగా మారిందని, ప్రజల తరఫున గట్టిగా నిలబడి ప్రశ్నించే నాయకులు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే గ్రామాల అభివృద్ధి సరైన దిశలో సాగి, ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష బలహీనతతో ప్రజల్లో తగ్గుతున్న నమ్మకం,సిపిఐ, సిపిఎం కాలం గుర్తుచేసుకుంటున్న గ్రామస్థులు. ప్రశ్నించే నాయకత్వం లేక ప్రజల్లో పెరుగుతున్న నిరాశ ప్రతిపక్షం చురుకుగా మారాలని ప్రజల యొక్క కోరిక.ఇంతకుముందు గ్రామాల్లో సిపిఐ, సిపిఎం వంటి ప్రతిపక్ష పార్టీలు బలంగా ఉండటంతో




ప్రజలు కొంతమేరకు ధైర్యంగా ఉండేవారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అధికారులను ప్రశ్నించే నాయకత్వం ఉండేది. కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న ఆ నమ్మకం రోజురోజుకూ తగ్గిపోతూ, ప్రజల్లో నిరాశ పెరుగుతోందని వారు చెబుతున్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లే ప్రతిపక్షం బలహీనపడడంతో, అధికార పక్షంపై పర్యవేక్షణ తగ్గిపోయిందని అభిప్రాయపడుతున్నారు. దాంతో అభివృద్ధి పనుల్లో పారదర్శకత లోపించడంతో పాటు నాణ్యత కూడా తగ్గుతోందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు చురుకుగా వ్యవహరించి, ప్రజల సమస్యలపై గట్టిగా స్పందించాలని, ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ముందుకు రావాలని గ్రామస్థులు కోరుతున్నారు.పైస్థాయి నాయకత్వానికి చేరని గ్రామ సమస్యలు ,మండల స్థితిగతులపై ఉన్నత నాయకత్వం మౌనం పై ఆరోపణలు, కార్యకర్తల సమస్యలు పట్టించుకోని పార్టీ వ్యవస్థపై విమర్శలు గ్రామాల వాస్తవ పరిస్థితులపై దృష్టి పెట్టాలని ప్రజల డిమాండ్. మండలంలో జరుగుతున్న పరిణామాల మధ్య బలహీనంగా మారిన ప్రతిపక్ష పార్టీల పరిస్థితిపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి పనుల్లో ఉన్న లోపాలు పైస్థాయి నాయకత్వానికి తెలుస్తున్నాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి స్థానికంగా కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సరైన స్థాయికి చేరడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను సమర్థంగా ప్రతిబింబించే విధంగా పార్టీలు వ్యవహరించడం లేదని, పైస్థాయి నాయకత్వం గ్రామాల్లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయిఇప్పటికైనా పార్టీలు తమ అంతర్గత వ్యవస్థను బలోపేతం చేసుకుని, కిందిస్థాయి కార్యకర్తలకు ప్రోత్సాహం అందించి, ప్రజా సమస్యలపై గట్టిగా స్పందించాల